


# నవభూమి వరంగల్
అనుబంధం

19 నవంబర్,2024 మంగళవారం పేజిలు:6

www.epaper.navabhoomi.in


# వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

- వ్యవసాయ కూలీలకు తక్షణమే సమగ్ర చట్టం చేయాలి
- వ్యవసాయ కూలీలకు నెలకు 12,000 ఇవ్వాలి
- కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో కూలీలకు కేటాయింపులు లేవు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలను విస్మరిస్తున్నాయి
- రేవంత్ హామీ రెడ్డి 12,000 జీవనభృతి హామీ అమలు చేయాలి
- అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**మహబూబాబాద్‌టౌన్ నవంబర్18 నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండం రాజుపల్లి గ్రామంలో ఈ రోజు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఎ ఐ కె ఎం ఎస్) రాష్ట్ర కమిటీ పిలుపుతో వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి సోమవారం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ 45 లక్షల కోట్ల బడ్జెట్లో గానీ, రాష్ట్ర ప్రభుత్వ 3 లక్షల కోట్ల బడ్జెట్లో గానీ వ్యవసాయ కూలీల కోసం ప్రత్యేకంగా ఎలాంటి కేటాయింపులు చేయలేదు. వ్యవసాయ ఉత్పత్తిలో కూలీల శ్రమ కీలకమైంది. అయితే, ప్రస్తుతం ఉన్న ధరల ప్రకారం ఒక కుటుంబం కనీసం జీవించేందుకు నెలకు ?26,000 కావాలి.

రాష్ట్రంలో 60 లక్షల మందికి పైగా వ్యవసాయ కూలీలు ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వీరికి ఆర్థిక సాయం చేయగల సామర్థ్యం ఉన్నప్పటికీ, సంపన్న వర్గాల పట్ల మాత్రమే ప్రేమ చూపిస్తూ, కూలీల కోసం ఏమీ చేయడం లేదు అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేత రేవంత్ రెడ్డి ఇచ్చిన వ్యవసాయ కార్మికులకు నెలకు 12,000 జీవనభృతి హామీ ఇప్పటివరకు అమలు కాలేదని ఆయన విమర్శించారు. ఆరు గ్యారెంటీలు అరకొరగానే అమలవుతున్నాయి. దేశవ్యాప్తంగా 14 కోట్ల వ్యవసాయ కూలీల కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఏమీ చేయలేదు. పైగా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కూలీలను మోసం చేస్తున్నాయన్నారు. మూడెకరాల లోపు భూమి కలిగిన చిన్న రైతులు కూడా వ్యవసాయ కూలీలపై ఆధారపడుతున్నారు. అందుకే వ్యవసాయ కూలీలకు కనీసం నెలకు 12,000 జీవనభృతి ఇవ్వాలని మా సంఘం డిమాండ్ చేస్తోంది. పేదలందరికీ నెలకు 4,000 పెన్షన్ అందించాలని కూడా కోరుతున్నాం అని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

**ఆందోళనకు పిలుపు:**

ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి డిసెంబర్ 2 వరకు దేశవ్యాప్తంగా జరుగనున్న ఆందోళనలో వ్యవసాయ కూలీలు, ఇతర పేదలు విరివిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మహేందర్, లింగయ్య, నారాయణ, జానీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి త్వరలో 3500 ఇందిరమ్మ ఇండ్లు

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి నవంబర్ (18):** పాలకుర్తి నియోజకవర్గానికి త్వరలో 3500 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అందనుంచ నున్నదని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు..నేడు ప్రజాపాలన విజయోత్సవ సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ సుబేదారిలో జరిగే బహిరంగ సభ విజయవంతం చేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు, పాలకుర్తి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కూడా మొదలయ్యాయని, ఇది ఆరంభం మాత్రమే కానీ ఇంకా చాలా పనులు ఉన్నాయని తెలిపారు. ప్రతి పనిని పూర్తి చేస్తానని, వెనకడుగు వేసేది లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, 500 కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ 5 లక్షల నుండి 10 లక్షలకు పరిమితి పెంచడం, సీఎం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, నల్ల శ్రీరామ్, సురేష్ నాయక్, మండల కార్యదర్శి బైరు భార్గవ్, పట్టణ అధ్యక్షులు నాగన్న, మాజీ మార్కెట్ చైర్మన్ రాఘవరావు, మాజీ సర్పంచ్ ఏకాంతరావు, నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు 4455 మంది స్వయం సహాయక సభ్యులు

## డిఆర్డిఓ పీడీ వసంత



**జనగామ నవభూమిప్రతినిధి నవంబర్(18):** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన సందర్బంగా.ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనడానికి .నేడుమంగళ వారం.జిల్లానుండి 4455మంది స్వయంసహాయక సభ్యులు 99బస్సులలో ఉదయం 9 గంటలకు హన్మ కొండకు వెళ్తున్నట్టు డిఆర్డిఓ పీడీ వసంత తెలిపారు.అలాగే ముఖ్యమంత్రిచేతులమీదు గా,బ్యాంకు లింకేజి చెక్కులపంపిణి, ఇందిరా మహిళాశక్తిభవనాలకుశ్రీకారంఉంటుందన్నారు.హ్యాండ్లూమ్స్,టెక్స్ టైల్స్,పెంబర్తికి చెంది న బ్రాస్ వస్తువులతో ఆర్ట్స్ కాలేజ్లో ఇప్పటి కే..స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు పీడీ తెలిపారు

# గ్రూప్ -3 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమిప్రతినిధి నవంబర్(18):** జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో రెండవ రోజు గ్రూప్3కేంద్రాలను జిల్లాకలెక్టర్ రిజ్వాన్ సోమవారం పర్యటించి ధర్మకంచలోనీ ప్రభు త్వ జూనియర్ కళాశాల ,నెహ్రూ పార్క్ వద్ద సెయింట్ పాల్ హైస్కూల్లలో ఏర్పాటుచేసిన గ్రూప్ -3 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.విద్యార్థుల హాజరు శాతంను అడిగి తెలుసు కున్నారు. ధర్మకంచలోని కళాశాలలో 240 మందికి 67 గైరుహాజరు కాగా 173 మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు.అదేవిధంగా సెయింట్ పాల్ హైస్కూల్లో336మందికిగాను 97మంది గైరుహాజరు కాగా 239మంది పరీ క్షకు హాజరైనట్లు వివరించారు.మొతంగా 5,446 మందికి గాను 2366 గైరు హాజరు కాగా3080మందిపరీక్షకుహాజరైనట్లుతెలియజేసారు.అనంతరం వైద్య శిబిరం సంద ర్శించి పరిశీలించారు. బయోమెట్రిక్ హాజరు ను, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపిరామ్, హౌసింగ్ ఈఈ దామోదర్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవిలత,ప్రభుత్వ కళా శాల ప్రిన్సిపాల్ ఎన్.పావని కుమారి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి మన్యం కొండ, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ దేవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 10వ జోనల్ మీట్ క్రీడలలో ప్రతిభ కనబరిచిన సాంఘీక సంక్షేమ విద్యార్థినులు

### పాలకుర్తి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యార్థినులు



**పాలకుర్తి నవభూమి నవంబర్ (18):** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలు, సూర్యాపేట జిల్లా నడిగూడెం గ్రామంలో జరిగిన 10వ జోనల్ మీట్ క్రీడలలో ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా ఖోఖో అండర్ 14,17,19లో ప్రథమ బహుమతి,వాలీబాల్ అండర్17లో ద్వితీయ బహుమతి, కబడ్డీ అండర్ 17,19లో ప్రథమ బహుమతి, టెనికాయిట్ అండర్ 14, 17లో ప్రథమ బహుమతి, బాల్ బ్యాట్ మెంటన్ అండర్ 17లో ప్రథమ బహుమతి, అథ్లెటిక్స్ లో హాసిని 1500 మీటర్స్ ద్వితీయ బహుమతి, 3%ని% ప్రథమ బహుమతి, 800 మీటర్స్ ద్వితీయ బహుమతి, నాగ పూజిత 600 మీటర్స్ ద్వితీయ బహుమతి, హైజంప్ ప్రథమ బహుమతి, కే సింధు 200 మీటర్స్ ప్రథమ బహుమతి, 100 మీటర్స్ ప్రథమ బహుమతి, అనూహ్య 3%ని% ప్రథమ బహుమతి సాధించారు.క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.స్వరూప, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలు విజయవంతం చేయాలి

### ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్చార్జ్ చిక్కుడు రాములు ముదిరాజ్



**పాలకుర్తి నవభూమి నవంబర్ (18):** ఈ నెల 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లుగా ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్చార్జ్ చిక్కుడు రాములు ముదిరాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మాచర్ల ఎల్లయ్య ముదిరాజ్ అధ్యక్షతన పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో దినోత్సవ వాల్ పోస్టర్ ను ముదిరాజ్ మహాసభ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిక్కుడు రాములు మాట్లాడుతూ, గత పదేళ్లుగా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నామని అన్నారు. పల్లె పల్లెకు ముదిరాజుల జెండాను ఎగరవేయాలని అన్నారు. ముదిరాజులను చైతన్యం చేసేందుకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల నాయకులు నీరటి చంద్రయ్య,మాజీ కార్యదర్శి మామిండ్ల లక్ష్మణ్, మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు దాసరి మధు,వల్మిడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నీరటి సోమయ్య, మహంకాళి సత్తయ్య, సొసైటీల మాజీ కార్యదర్శులు మామిండ్ల సోమయ్య, దాసరి యాకయ్య పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోట వెంకటేశ్వర్లు



**తొర్రూరు-నవభూమి:** పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండల వాసి కోట వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన గత కొంతకాలంగా పద్మశాలీల సమస్యల పైన పోరాటాలు చేయడమే కాక, సంఘ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నారు. దాన్ని గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఆయనకు రాష్ట్రస్థాయిలో పదవి అప్పగించి గౌరవించింది. ఈ సందర్భంగా కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పదవి రావడం తన బాధ్యతను పెంచిందని, పద్మశాలీల సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యాపారులు పట్టణ అభివృద్ధికి సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ పి. శాంతి కుమార్

**తొర్రూరు-నవభూమి:** వ్యాపారస్తులు తొర్రూరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ మ ట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా నిర్మిస్తున్న డ్రైనేజ్ దాటి వ్యాపారస్తులు రోడ్డుమీదకు వస్తున్నారని కార్యాలయ దృష్టికి వచ్చిందని రోడ్డుమీద వ్యాపారం చేసే ప్రతి ఒక్కరు నిర్మించిన డ్రైనేజ్ లోపలనే తమ వ్యాపారం చేసుకోవాలని సూచించారు. వ్యాపారం కు సంబంధించిన అడ్వర్టైజ్మెంట్ బోర్డ్స్ , మెట్లు, రేకులు వేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రతీ వ్యాపారస్తుడు పరిధి దాటి రాకూడదని ఎవరైనా డ్రైనేజీని ఆక్రమించి కట్టడాలు చేపట్టినట్లయితే మున్సిపల్ చట్టం 2019 ప్రకారం వారికి ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే తొలగించబడుతుందని అన్నారు. అలా ఆక్రమించి పెట్టడం వల్ల ట్రాఫిక్ అంతరాయం, పక్క షాప్ వారికి ఇబ్బంది అవుతుందన్నారు. ప్రతీ ఒక్కరు నూతనంగా నిర్మించిన కాల్వ దాటి రాకూడదని అన్నారు.

## ఎన్టీవీఎస్ జిల్లా అధ్యక్షుడిగా ధరంసోత్ వీరేష్ నాయక్ నియామకం



**మహబూబాబాద్ టౌన్ నవంబర్ 18 నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఈ రోజు నిర్వహించిన ఎన్ టీవీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో, ఎన్ టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్ పాల్గొని, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ధరంసోత్ వీరేష్ నాయక్ ను నియమించినట్లు ప్రకటించారు. ధరంసోత్ వీరేష్ నాయక్ నవతెలంగాణ విద్యార్థి సంఘంలో గత పదేళ్లుగా వివిధ హోదాల్లో పనిచేస్తూ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నో విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తూ, ఎన్ టీవీఎస్ బలోపేతానికి కృషి చేశారు. చిన్న గూడూరు మండలం బాబూజీ తండాకు చెందిన వీరేష్ నాయక్ శ్రమను గుర్తించి, ఎన్ టీవీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, ఎన్ టీవీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

## గర్భిణుల ఆరోగ్యానికి పోషకాహారం అవసరం



**తొర్రూరు-నవభూమి::** గర్భిణులు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్, ప్రాజెక్టు ఇన్చార్జి లక్ష్మీనారాయణ విజ్ఞప్తి మేరకు ఈ పోషకాహార పంపిణీకి నర్సింగ్ ఆఫీసర్ జి. పద్మావతి చేయూతను అందించారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రాజు మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల గర్భిణీలు రక్తహీనత సమస్య ఎదుర్కొంటున్నారని, దాన్ని అధిగమించేందుకు పోషకాహారం తీసుకోవడం తప్పనిసరని పేర్కొన్నారు.మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డకు జన్మనిచ్చే వరకు ఎలాంటి ఆరోగ్య సమ స్యలు తలెత్తకుండా ఉండేందుకు సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. పెద్ద వంగర లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమన్నారు.దాతల సహకారంతో పోషకాహారం అందించిన అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గిరి ప్రసాద్, మిరాజ్, ప్రియాంక మానస డీపీఎంఓ వనాకర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అభిరుచులకు అనుగుణంగా కార్ల డిజైన్లు





**తొర్రూరు-నవభూమి:** వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా కార్ల డిజైన్లు అందుబాటులోకి వస్తున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆదర్శ ఆటో మోటివ్స్ ఆధ్వర్యంలో మారుతి కంపెనీ నుండి వెలువడిన డ్యాజలింగ్ డిజైర్ కారును మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.... కారు కొనుగోలు అనేది సమాజంలో గౌరవ సూచకంగా ప్రజలు భావిస్తారని తెలిపారు. కార్ల మార్కెట్ తెలంగాణ రాష్ట్రంలో వృద్ధి చెందిందని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో అనేక రకాల కార్లు అందుబాటులోకి వచ్చాయని, మన బడ్జెట్లో నచ్చిన ఫీచర్లతో కారు కొనుగోలు చేస్తున్నారన్నారు. కారు ప్రస్తుతం మధ్యతరగతి ప్రజలకు సైతం అందుబాటులోకి వస్తుందన్నారు. కార్ల పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ గుగులోతు శంకర్, ఆదర్శ వరంగల్ సేల్స్ మేనేజర్ రేణుకుంట్ల అశోక్, తొర్రూర్ మేనేజర్ చిట్టిమల్ల మహేష్, షోరూం సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

# తేమ శాతం ధాన్యాన్ని కొనుగోలు రవాణా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమిప్రతినిధి నవంబర్(18):** తేమశాతం ధాన్యాన్నికొనుగోలుతోఅదేరోజు రవాణా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులనుఆదేశించారు.సోమ వారంతరిగొప్పుల, నర్మెట్టమండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించిధాన్యంకొనుగోలుకేంద్రాల నిర్వహణ సమగ్ర కుటుంబ సర్వే తీరును మండల అధికారులతో సందర్శించిపరిశీలిం చారు.ముందుగా తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లను పరిశీలిస్తూ నిర్వహణతీరునుఅధికారులను అడిగితెలుసుకు న్నారు.రైతులతో మాట్లాడారు తేమశాతం రాగానే ధాన్యాన్ని విక్రయిం చాలని జాప్యం చేయరాదన్నారు.రైతులకు ఏర్పాటుచేస్తున్నసౌకర్యాలనుఅడిగితెలుసు కున్నారు.సన్న ధాన్యం కొనుగోలుచేసేందుకు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు కోరగా మండల అధికారులు రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. తేదీని నిర్ణయించి సుమారు15మంది రైతులధాన్యంకొ నుగోలుకు సిద్ధంగాఉండాలని ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేకకేంద్రం ఏర్పాటుచేసి,ధాన్యంకుసరిపడా వాహనాల ఏర్పాటుతో సన్నరకందాన్యం కొనుగోలు చేస్తామని కలెక్టర్ తెలియజేశారు. అనంతరం అదేగ్రామంలోజరుగుతున్నసమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించారు. సర్వే ను వేగవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.తదనంతరం నర్మెట మండల కేంద్రంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యంకొనుగోలుకేంద్రాన్నిసందర్శించి పరిశీ లించారు.ప్రణాళికబద్ధంగా ధాన్యంకొనుగోళ్లు నిర్వహించాలన్నారు.కొనుగోలు చేసినధాన్యాన్ని అదేరోజు ఓపిఎంఎస్ అప్డేట్ చేసి వెంటనే తరలించాలన్నారు.నర్మెట మండల కేంద్రంలో సమగ్రఇంటింటి సర్వేతీరును పరి శీలించారు సర్వేవేగవంతంగా ఉండాలని సిబ్బందికిసూ చించారు.కలెక్టరు వెంట తరిగొ ప్పుల మండలతా సిల్దార్నాగేశ్వరచారి,ఎంపీ డీవో దేవేందర్ రెడ్డి, ఐకెపి ఎపిఎం రాములు, వ్యవసాయవిస్తరణ అధికారి ప్రవళిక, నర్మెట్ట మండలం తాసిల్దార్ రామానుజాచార్యులు, ఎంపీడీవోఅరవింద్ చౌదరి రైతులు,తదితరు లు పాల్గొన్నారు.

# అమాయక గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు






**రాయపర్తి నవంబర్ 18 (నవభూమి ):**రాయపర్తి మండల కేంద్రంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పై గిరిజనల ఆధ్వర్యంల మహా ధర్నాలో పాల్గొన్నరాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.కొడంగల్ నియోజకవర్గం లగచర్ల లో ఫార్మసిటీ



భూమి సేకరణ లో భాగంగా అన్యాయంగా గిరిజనుల భూమిని లక్కోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేసి, అక్కడ విఫలం అయి అమాయక గిరిజనుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని.అక్కడ బాద్యుల పైన ఎస్సి, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించరు.బాధిత కుటుంబలకు న్యాయం చేయాలనీ ఈ రోజు రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గిరిజన లు భారీ ధర్నా చేసి బాధిత కుటుంబలకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమం లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు, పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,నరసింహ నాయక్, జినుగు అనిమిరెడ్డి ,రంగు కుమార్ ,ఎండి నయీమ్, అష్రాఫ్ అలీ ,పూస మధు, ఉబ్బని సింహాద్రి,, శ్రీనివాస్ రెడ్డి ,రాము యాదవ్, మరియు గిరిజనులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## నూతన జంటలను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి నవంబర్ 18( నవ భూమి ):**రాయపర్తి మండలం సూర్య తండా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న కుమారుడు నరేష్ కుమార్ - నవ్య వివాహ రిసెప్షన్ వేడుకలో మరియు ఇటీవల వివాహం అయిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునవత్ పులిసింగ్ కుమారుడు వినోద్ - చైతన్యగార్లను ఆశీర్వదించి, శు



భాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో బిల్లా సుధీర్ రెడ్డి, పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, జీనుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, పూస మధు ,అష్రాఫ్ అలీ ,ఎండి యూసుఫ్ ఉబ్బని సింహాద్రి, మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళ వివరాలను ఓపీఎంఎస్లో సక్రమంగా నమోదు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



**జనగామ నవభూమిప్రతినిధి నవంబర్(18)**ధాన్యం కొనుగోళ్ళ వివరాలను ఓపిఎంఎస్లోసక్రమంగా నమోదుచేయాలనీఅధికారులకుజిల ్లాఅదనపు కలెక్టర్(రెవెన్యూ)రోహిత్ సింగ్ఆదేశించారు.సోమవారం జిల్లాలోనిలింగాల ఘనపురం మండలంలోని నెల్లుట్ల, పటేల్ గూడెం,నవాబుపేట, దేవరుప్పుల మండలం లోని చిన్నమడ్డూర్, సింగరాజుపల్లె, దేవరు ప్పుల, కొత్తవాడ గ్రామ పంచాయతీలలో ఐకేపీ, పీఏసీఎస్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలుకేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించి,పర్యవేక్షిం చారు.ఈసంద ర్భంగా ధాన్యంకొనుగోళ్ళ రిజిస్టర్లను తనిఖీ చేసి,ధాన్యంత ేమశాతాన్ని పరిశీలించినారు. ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాలను కేంద్రనిర్వాహకుల నుఅడిగితెలుసుకున్నారు.రైతు లుధాన్యంకేంద్రానికి తీసుకొచ్చినవెంటనేతూకంజరిపించాలని,ధాన్యంబస్తాలలోడింగ్ ప్రక్రియను వేగవంతంతో,సంబంధితమిల్లు లకుతరలించాలనిసూ చించారు.అదేవిధంగా ధాన్యంకొనుగోళ్ళ వివరాలను ఎప్పటి కప్పుడు సరైనవిధంగా ఓపీఎంఎస్లోనమోదు చేయాలన్నారు. తద్వారా రైతుల ఖాతాల్లోకి సకాలంలో కొనుగోలునగదు జమవుతుంద ని తెలిపారు.ఈపర్యవేక్షణలో అదనపు కలె క్టర్ వెంట జిల్లాఅధికారిని సరస్వతి, డీటీ సీఎస్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సజావుగా గ్రూప్-3 పరీక్ష

### జిల్లాఅదనపుకలెక్టర్(స్థానికసంస్థలు)పింకేష్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధినవంబర్(18) :**జిల్లాలోగ్రూప్-3పరీక్ష(పేపర్-1,2,3)సోమవారం సజావుగా జరిగాయని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తెలిపారు.ఈసందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఓఎంఆర్ జవాబు పత్రాలను పోలీసులపర్యవేక్షణలోప్రభుత్వవాహనంలోసీల్వేసిఅత్యంతజాగ్రత్తగాహైదరాబా దులోని టీజీపీఎస్సీ కార్యాలయానికి తరలించారు.ఈకార్యక్రమంలో ఏసీపీ పార్థసారథి, డీఈఓ రాము, సంబంధిత అధికారులు, పోలీసులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్షకు 53 శాతం హాజరు

**కరీంనగర్-నవభూమి:**రెండు విడతలలో జరిగిన పరీక్షకు అభ్యర్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకున్నారు. హాల్టికెట్, గుర్తింపు కార్డు పరిశీలించి లోనికి అనుమతించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు. అదనపు పాలనాధికారి ప్రఫుల్దేశాయ్ జిల్లాలోని పలు కేంద్రాలను సందర్శించారు. సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలోని స్ట్రాంగ్రూముల సీలును అదనపు కలెక్టర్, ఆర్డీవో మహేశ్వర్, ఏసీపీ విజయ్కుమార్, పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్లు వరలక్ష్మి, సతీష్ సమక్షంలో తీశారు. పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష పత్రాలను తరలించారు.

## అమెరికాలోని తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ హ్యూస్టన్ 10 వ వార్షికోత్సవ వేడుకలు

**- టాస్క్ సిఓఓ,..ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**




**కల్వకుర్తి,నవంబర్ 17,నవ భూమి ప్రతినిధి:-**పుట్టినగడ్డ కల్వకుర్తి నియోజకవర్గానికి అందించినమరియుఅందిస్తున్నస్వచ్ఛంధ సేవా అభివృద్ధి కార్యక్రమాలకు గానుసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డినితెలంగాణ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ హ్యూస్టన్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించిన అసోసియేషన్,ఈ సందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ముందుగా 10 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న అసోసియేషన్ బృందానికి ప్రత్యేక అభినందలు తెలుపుతూఇంత అద్భుతంగా స్వాగతం పలికి ప్రతిష్టాత్మకమైన ఎక్సలెన్స్ అవార్డు తనకి అందించినందుకు గాను ముందుగా అసోసియేషన్ కార్యనిర్వహక వర్గానికి మరియు హ్యూస్టన్ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదే విధంగా అసోసియేషన్ వారు నిర్వహిస్తున్నఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ వాదులుగా మనందరినీ కలుపుతున్న భాష,తెలంగాణ సంస్కృతి,వేడుకలు జరుపుకోవడం ద్వారా తెలంగాణ సంప్రదాయాలు, విలువలు మరియు గొప్ప చరిత్రను తరువాత తరాలకు బాధ్యతగా అందించొచ్చు,మనం విదేశంలో మన తెలంగాణ మూలాలున్న వ్యక్తులందరిని ఏకం చేస్తూ,మన మూలాల గురించి గర్వపడేలా,మన అనుభవాలను పంచుకోవడానికి,ఒకరికొకరు మద్దతివ్వడానికి తెలంగాణవాదులుగా మన గుర్తింపును మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్న అసోసియేషన్ వారిని అభినందించాల్సిన అవసరం ఉంది.భాష,సంస్కృతికే పరిమితం కాకుండా సమాజ సేవలో కూడా తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ హ్యూస్టన్ భాగం కావడం సంతోషించాల్సిన విషయంఇంత గొప్పకార్యక్రమాలతో ముందుకుసాగుతున్న అసోసియేషన్ వారికి ప్రతిఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటా

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**కల్వకుర్తి,నవంబర్ 18,(నవభూమిప్రతినిధి):-**కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంచెర్కూర్ గ్రామానికి చెందిన నిలాం భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబానికి పరామర్శించి, 5,000 /- వేల రూపాయలు అందజేసి,భాగ్యమ్మ ఇద్దరు పిల్లలను విద్య, ఆరోగ్య పరంగా,అన్నివిధాలా ఆదుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బీమయ్యా గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహా,శ్రీనివాస్, మైసయ్య, లాలయ్య, ఆలీ, రాజు, రామరాజు గొడుగు యాదయ్య, రమేష్, జంగయ్య, తదితరులు ఉన్నారు.

# సంస్థాగత ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


- క్రియాశీల సభ్యత్వం నమోదు
- గ్రామ కమిటీల ఎన్నికలు
- శక్తి కేంద్ర ఇన్చార్జిల బాధ్యతలు




**కల్వకుర్తి,నవంబర్ 17,నవభూమిప్రతినిధి:-**భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణకు అధిష్టానం అన్ని ఏర్పాటు చేస్తుంది. సాధారణ సభ్యత్వం పూర్తి కాగా క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుంది.కల్వకుర్తి మండలం బిజెపి పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల కార్యశాల కార్యక్రమన్ని మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి పార్టీ మండల ఎన్నికల ఇన్చార్జి నిరంజన్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలలో బిజెపి పట్ల మంచి ఆదరణ ఉందని అన్నారు.ఎవరైతే 100 కు పైగా సభ్యత్వాలు చేశారో వారు క్రియాశీలక సభ్యత్వం ఆన్లైన్లో తీసుకోవాలని కోరారు.పార్టీ బలోపేతం కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యతను ఇస్తుందని తెలియజేశాడు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి గ్రామం వస్తానని గ్రామాలలో బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించాడు. అదే విధంగా పార్టీ సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రన్ని గత 10సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ వల్ల ప్రజలందరూ నష్టపోయారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. సంస్థాగత ఎన్నికలలో అధిక స్థానాలు బిజెపి గెలుచుకునేలా కార్యకర్తలు, ఆయా మండల నాయకులు కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ నిరంజన్ గౌడ్,సురేందర్ గౌడ్, రామచంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,బాలరాజ్ గౌడ్,

# తెలంగాణ సర్పంచ్ ఎన్నికలు మరింత ఆలస్యం






**కల్వకుర్తి,నవంబర్ 17,నవభూమి (ప్రతినిధి):-**స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను నిర్దేశించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఇప్పటి వరకు 3 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి బీసీ రిజర్వేషన్ల పై ప్రజాభిప్రాయాలు, అర్జీలు స్వీకరించామని, జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని చెప్పారు. అయితే నివేదిక ఇచ్చేందుకు గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. ఇవాళ ఓ టీవీ చానల్‌తో మాట్లాడిన ఆయన పై వ్యాఖ్యలు చేశారు.కాగా, హైకోర్టు తీర్పును అనుగుణంగా ఈ నెల 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఐఏఎస్ బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసింది.నెల రోజుల్లో అధ్యయనం పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. అయితే,నివేదిక ఇచ్చేందుకు కమిషన్ ప్రభుత్వాన్ని కోరితే ఆ ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ డిసెంబర్‌లోనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని వచ్చే సంక్రాంతి నాటికి అన్ని గ్రామాల్లోకి కొత్త సర్పంచులు వస్తారని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.అయితే రిజర్వేషన్ల పెంపు కోసం ఏర్పాటైన డెడికేటెడ్ కమిషన్ గడువు పెంపు ప్రతిపాదనను తెరమీదకు వస్తుండటంతో ప్రభుత్వం భావిస్తున్నట్లుగా సర్పంచ్‌ల ఎన్నికలు సంక్రాంతిలోపే పూర్తవుతాయా లేక మరికొంత కాలం ఎదురు చూపులు తప్పవా అనే చర్చ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

# మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్‌ను ముందస్తు అరెస్ట్



**కల్వకుర్తి,నవంబర్ 18,(నవభూమి ప్రతినిధి):-**లగచర్ల గ్రామంలో ఫార్మ భూసేకరణలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని పరిశీలించేందుకు సోమవారంజాతీయ ఎస్టీ కమిషనర్ జాలోతు హుస్సేన్ లగచర్లలో పర్యటించనున్నారు.ఈ సందర్భంలో ఎస్టీ కమిషనర్ హుస్సేన్ ను కలవకుండా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్నాయక్తో పాటు స్థానిక నాయకులను ముందస్తుగా కడ్తాల్ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లగచర్లగిరిజనులకు అన్యాయం జరుగుతుంటే కళ్ళారా చూస్తూ ఊరుకోలేమని,న్యాయం కోసం ఎస్టీ కమిషనర్ను కలవడానికి బయలుదేరిన తమను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని తెలిపారు. తన జాతి జనుల కోసం పోరాడుతుంటే రేవంత్ సర్కార్ అక్రమంగా కేసులు పెడుతుంటే చూస్తూ ఊరుకోలేమని తెలిపారు.అలాగే తన జాతి జనులు బాగోగుల కోసం ఎన్నిసార్లైనా జైలుకి వెళ్ళడానికి సిద్ధమని హెచ్చరించారు.ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మానుకొని అక్రమంగా అరెస్టు చేసిన గిరిజనులను వెంటనే విడుదల చేసి వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో పిఏసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ ఉప సర్పంచ్ శారదా పండు నాయకులు శ్రీను మహేష్ అంజి శ్రీకాంత్ రాజు జగన్ రాజేష్ భీమన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి



# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి దశరథ్ నాయక్

## ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్







**కల్వకుర్తి,కడ్తాల్,నవంబర్ 18,(నవభూమిన్యూస్ప్రతినిధి):**-కడ్తాల్ మండల కేంద్రానికి సమీపంలోఉన్న టోల్ ప్లాజా దగ్గర ఆదివారం సాయంత్రం ఆగి ఉన్న లారీని ఢీకొని తుప్పరి రాజు, సిద్ధిగారి మహేష్ అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.సోమవారం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్,రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు.అనంతరం వారి మృతదేహాలకు పూలమాలేసి నివాళులర్పించారు.అనంతరం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల చొప్పున 10,000/వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.గోలి శ్రీనివాస్ రెడ్డి తన అభిమాని తుప్పరి రాజు కుటుంబానికి 10,000 వేలు,మహేష్ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ నాయకులు అంజి మహేష్ శ్రీకాంత్ వెంకటేష్ కృష్ణ శివ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కేసీఆర్, హరీశ్ కు బిగ్ షాక్.. విచారణకు రంగం సిద్ధం!

**కాళేశ్వరం-నవభూమి:** బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్రావును జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణకు పిలవనున్నట్లు తెలుస్తుంది.

వీరిద్దరినీ ఈ నెలాఖరున లేదా డిసెంబరు తొలివారం లో విచారించే అవకాశాలు కనపడుతున్నాయి. 21న హైదరాబాద్ రానున్న జస్టిస్ ఘోష్.. వచ్చే నెల 5 దాకా ఇక్కడే ఉండనున్నారు. మాజీ సీఎస్లు ఎస్కే జోషి, సోమేష్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి రజత్కుమార్, సీఎంవో మాజీ ఓఎస్డీ, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పరిశీలించిన స్మితా సభర్వాల్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును తొలుత కమిషన్ క్రాస్ ఎగ్జామిన్ చేయనుంది.ప్రాజెక్టు నిర్మాణంలో కీలక నిర్ణయాలు తీసుకున్నది ఎవరు? మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో బ్యారేజీలు కట్టాలని నిర్ణయించిందెవరు?బ్యారేజీల వైఫల్యానికి కారణాలు ఏంటి? రీ ఇంజనీరింగ్తో కాళేశ్వరం ప్రాజెక్టును తెరమీదికి తేవడానికి కారణమేంటి? వంటి వివరాలను కమిషన్ సేకరించే అవకాశాలున్నాయి.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## కొనుగోలు కేంద్రంలో రైతులను ఇబ్బందులు పెటొద్దు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



కడ్తాల్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి,నవంబర్ 18,(నవభూమి ప్రతినిధి):**-సమాజంలో రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్షమాని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు.సోమవారం కడ్తాల్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ప్ర భుత్వం రైతులను తేమ.ఇతర కారణాలతో అనేక ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని.ఇప్పుడు అలా చేయకుండా రైతుల సంక్షేమం కోసం అధికారులు.ధాన్యం కొనుగోదారులు కృషి చేయాలని కోరారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సంవత్సరం సన్న ధాన్యానికి 5 వందలు ప్రతి కింటాకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రైతులు దళారుల మాటలు నమ్మితే మోసం జరుగుతుందని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు. వ్యవసాయ మార్కెట్ కు తీసుకువచ్చి విక్రయాలు జరుపుకోవాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఎలాంటి మోసాలకు తావు లేకుండా పాటుపడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండ మండల సగర నూతన కమిటీ ఎన్నిక



**కల్వకుర్తి,నవంబర్ 18,(నవభూమి ప్రతినిధి):**ంనాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల సగర నూతన కమిటీఎన్నికజిల్లా నాయకులు వావిలాల భీమయ్య సగర,కల్వకుర్తి మండల అధ్యక్షులు వావిలాల సురేష్, మరియు నాయకులు మెరుగు శ్రీనివాస్,ధ్యాపవెంకటేశం ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు.వెల్దండమండల అధ్యక్షులు గాఆలేటి నారాయణ సగర,గౌరవ అధ్యక్షులుగా సంద వెంకటేష్ ఉపాధ్యక్షులుగా 1)ఆలేటి జంగయ్య,2) ద్యాప లక్ష్మయ్య,ప్రధాన కార్యదర్శిగా ద్యాప జంగయ్యసహాయ కార్యదర్శిగా కొండ శేఖర్,కోశాధికారిగా మెరుగురవీందర్,ప్రచార కార్యదర్శి గా కొండ రాఘవేందర్,మరియు కార్యవర్గ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశం లో సగరుల అభ్యున్నతి కోసం మరియు సగరులను %దీజ-ణ% నుండి %దీజ-ూ% మార్పు కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలోవెల్దండ, కుప్పగండ్ల గ్రామాల కమిటి సభ్యులు మరియు కల్వకుర్తి మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







**కల్వకుర్తి,నవంబర్ 18,నవభూమి ప్రతినిధి):**-కల్వకుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.సోమవారం రోజు కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి కల్వకుర్తి పట్టణంలో పలు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు.వెల్దండ మండల ఎంపీడీవో కార్యాలయంలో కోడిపిల్లలను లబ్ధిదారులకు పంపిణీచేశారు. అనంతరం మార్చల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్లను విద్యార్థులకు అందించటం జరిగింది.మార్చాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు మరియు సంజాపూర్ -మార్చాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. అనంతరం కడ్తాలకు చెందిన ఇద్దరు యువకులు ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం మరియు మాడ్గుల మండలం నాగిల్లలో ఇరువురు కొట్టుకొని చనిపోయిన విషయం తెలిసి వారి మృత దేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశీలించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,వివిధమండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గృహ నిర్మాణాలు



**కల్వకుర్తి,(నవభూమిప్రతినిధి):**-రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం ఆర్కపల్లిగ్రామంలోఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కొనసాగుతున్న పూర్తి ఇండ్ల నిర్మాణం, అసంపూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా సోమవారం నిరుపేద కుటుంబానికి చెందిన ఏపూల ఎలిసాఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీచైర్మన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్, ఇప్పించడం జరిగింది.నిరుపేద కుటుంబానికి చెందిన ఏ పుల ఎలిసా కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్, రాజు,వర్ధన్ రెడ్డి,పందుల,రమేష్,బంగారు,సైదులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం

### - టాస్క్ - సి.ఓ.ఓ,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి.నవంబర్ 18,నవభూమి ప్రతినిధి:**–అమనగల్ పట్టణ కేంద్రంలోని ఐక్యతఉచిత కంటి వైద్య శిబిరానికల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజలు అందరూ ఈ నెల 19 మంగళవారం నుండి 27 బుధవారం వరకు ప్రతి రోజూ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు కొనసాగుతుంది అని,ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు,కంటి శుక్లాలకు సంబంధించిన సర్జరీలు కూడా చేయబడును అని ఈ శిబిరం తొమ్మిది రోజుల పాటు కొనసాగుతుందని ఈ కంటి వైద్య శిభిరం ఆమనగల్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు కల్వకుర్తి (రోడ్)లో నిర్వహిస్తున్నామని, నియోజకవర్గ ప్రాంత ప్రజలుఅందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి క్యాంప్ కి హాజరయ్యే వారందరు ఒక కాఫీ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రాగలరని కోరారు.ఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి తో పాటు ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి,కరుణాకర్ గౌడ్, మల్లేష్ నాయక్,శ్రీను,కొండల్ రెడ్డి,అభినవ్ రెడ్డి, మల్లయ్య,కొండల్ యాదవ్, రఘు,గణేష్,శేఖర్,శ్రీపతి రాజు,విజయ్,నాగిల్ల శివ,కాకి శివ,కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిఎమ్మెల్యే ఆదేశాలమేరకు సిసిరోడ్డు పనులనుప్రారంభించినసత్యనారాయణ

### బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక.సత్యనారాయణ



**పాలకుర్తి నవభూమి నవంబర్ (18):**పాలకుర్తినియోజకవర్గ ఎమ్మెల్యేమామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం సి.సి.రోడ్డుపనులను ప్రారంభించినట్లు కొడ కండ్ల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ తెలిపారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ,జిల్లాలోని కొడకండ్ల మండలం చెరువుముందు తండా గ్రామ పం చాయతీ పరిధిలోని.సి.సి.రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందనీతెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేఅభివృద్ధేలక్ష్యంగా ముందుకు సాగుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకుసంక్షేమపథకాలు అందిస్తున్నారన్నారు. తండాలనుఅబివృద్ధిచేయడమేలక్ష్యంగా ముందుకుసాగుతూ న్నారనీతెలిపారు. ఈకార్యక్రమంలోకొడకండ్ల మండలం అధ్యక్షులు ధరావత్.సురేష్నాయక్, నియోజకవర్గయూత్ అధ్యక్షులు ధరావత్.రాజేష్నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయావరణలో కార్తీక సోమవారం దీపారాధన

**దెందులూరు నవంబర్ 18 నవభూమి :** కార్తీక సోమవారం సందర్భంగా జిల్లాలోనే కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా అమ్మలగన్న అమ్మగా పేరుపొందిన మండలంలో ని గాలాయగూడెం గ్రామంలో ని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయావరణలో ఉన్న శివాలయం మండపంలో కార్తీక సోమవారం సందర్భంగా దీపారాధన కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా భారీ దీపాలతో దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. గాలాయగూడెం గ్రామస్తులు మహిళలు అయ్యప్ప మాల దారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరికి ఆలయ కమిటీ సహాయ సహకారాలు అందించింది.

## జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో విజేతగా ఆదర్శ విద్యార్థులు

### గ్రూప్ ఫోక్ డాన్స్ లో రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలకు ఎంపిక

**కాటారం,నవంబర్ 18 నవభూమి ప్రతినిధి:**జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో కాటారం మండల కేంద్రానికి చెందిన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు గ్రూప్ ఫోక్ డ్యాన్స్ విభాగంలో విజేతలుగా నిలిచారు.యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యువజన ఉత్సవాల్లో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలకు ఎంపికయ్యారు. ఆదర్శ విద్యార్థులకు జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి జైపాల్,జిల్లా సైన్స్ అధికారి స్వామి,పీడీలు రమేష్,రాజయ్య,డీసీఈబీ అసిస్టెంట్ సెక్రెటరీ భద్రయ్య, ఏసీజీ రవీందర్ రెడ్డిలు సర్టిఫికెట్, బహుమతులను అందజేశారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను,శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు శిరీషా,బీఏరావు,సతీష్ లను ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్, కరస్పాండెంట్ కార్తీక్ రావు,ప్రిన్సిపాల్ కృషితలు అభినందించి సన్మానించారు.



## లగచర్ల గ్రామ గిరిజన రైతులకు మద్దతు తెలుపుతూ బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

### మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు..



**పాలకుర్తి నవభూమి నవంబర్ (18):** జనగామ జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రం చౌరస్తాలో, కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామ గిరిజన రైతులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో.. పాలకుర్తిలో భారీ ఎత్తున నిరసన తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు,గిరిజన నాయకులు

ఈ కార్యక్రమంలో ధరావత్ గాంధీ నాయక్ టీఎస్ జిసిసి మాజీ చైర్మన్,

రాజేష్ నాయక్ ఓయూ జెఏసి వైస్ చైర్మన్,

పుస్కూరి శ్రీనివాసరావు పాలకుర్తి మాజీ జడ్పీటీసీ,జ్యోతి నాయక్ మాజీ ఎంపీపీ కోడకండ్ల,ధరావత్ యాకుబ్ నాయక్ పాలకుర్తి ఎస్టి సెల్ మండల అధ్యక్షులు,బానోత్ మహేందర్ నాయక్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు,మాచర్ల ఎల్లయ్య బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,జరుపుల బాలు నాయక్ జిల్లా గిరిజన నాయకులు,లకావత్ నాగరాజ్ నాయక్,లకావత్ వెంకట్ నాయక్ మండల యువజన నాయకులు,మాజీ ఎంపీపీలు,మాజీ జెడ్పిటిసిలు, మహిళ నాయకురాలు ,బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, గిరిజన నాయకులు ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధు హత్య కుట్రపై విచారణ జరిపించాలి

- విచారణ చేస్తే మరెన్నో విషయాలు తెలుస్థాయి
- రాజకీయ అడ్డు తొలగించుకునేందుకే కుట్రలు
- ప్రజలకు పుట్ట మధు సేవ చేయడం నేరమా..
- ప్రెస్‌మీట్‌లో బిఆర్ఎస్ నాయకుల ఆవేదన



**కాటారం,నవంబర్ 18 నవభూమి ప్రతినిధి:**నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హత్యకు జరిగిన కుట్రపై విచారణ చేపట్టాలని కాటారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్, యూత్ అద్యక్షులు రామిల్ల కిరణ్, యూత్ నాయకుడు జక్కు శ్రావణ్ లు మాట్లాడుతూ బీజేపీ నాయకుడు చల్లా నారాయణరెడ్డి స్వీయంగా అంగీకరిస్తూ,చేసిన వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలన్నారు. గతంలో మంథని ఎమ్మెల్యేగా, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్‌గా ప్రజలు ఎన్నుకున్న పుట్ట మధూకర్‌ను హత్య చేయించేందుకు ప్రేరేపిస్తూ మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు,ఆయన సోదరుడు శ్రీనుబాబులు కుట్ర చేసినట్లు చల్లా నారాయణరెడ్డి స్వయంగా వీడియో ద్వారా వెల్లడించారని,సాక్ష్యాత్తు తనతోనే హత్య చేయించేందుకు కారులో ప్రయాణం చేస్తున్నప్పుడు మరియు ఫోన్ల ద్వారా ప్రేరేపిస్తూ,పథకం రచించారని వీడియో ద్వారా వెల్లడించారని అన్నారు.ఈ ప్రాంతంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడుతూ పేదవర్గాలకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తున్న పుట్ట మధును అడ్డు తొలగిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు స్వయంగా తనకు చెప్పినట్లు నారాయణరెడ్డి వెల్లడించారని అన్నారు. ఈ కుట్రపై పూర్తి విచారణ చేస్తే పుట్ట మధుపై జరిగిన కుట్రతో పాటు మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. అయితే గతంలో అనేక సందర్భాల్లో తనను చంపడానికి ప్రయత్నాలు చేస్తున్నారని పుట్ట మధు ప్రజల ముందు వెల్లడించడం జరిగిందని వారు గుర్తు చేశారు, ఇలాంటి తరుణంలో ప్రభుత్వం గన్‌మెన్‌లను తొలగించడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు. గన్‌మెన్‌లను తొలగింపు కూడా ఈ కుట్రలో బాగమై ఉంటుందని వారు అనుమానం వ్యక్తం చేశారు. పుట్ట మధుకు ఎలాంటి హాని జరిగినా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, వెంటనే పుట్ట మధుకు భద్రత కల్పించాలన్నారు. నీతికి నిజాయితీకి మారుపేరు తమ నాయకుడని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను నమ్మిస్తున్నారని, ప్రజలు సైతం నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తున్నారని, కానీ ఇంత నీచరాజకీయాలు చేస్తారని ఎవరూ ఊహించలేదని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి చల్లా నారాయణరెడ్డి వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకుని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆయన సోదరుడు శీను బాబును విచారణ చేయాలని, అలాగే పుట్ట మధుకు భద్రత కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మందల లక్ష్మారెడ్డి,వంగల రాజేంద్ర చారి,గాలి సడవలి, నరివేద్ది శ్రీనివాస్, ఉప్పు సంతోష్, జాగిరి మహేష్ రామిళ్ళ రాజు, ఆత్కూరి శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

